కౌడిపల్లి: కొట్టాలలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, చేగుంటలో..

రామాయంపేట: కేసీఆర్ కాలనీలో బతుకమ్మలు

పెద్దశంకరంపేట తహసీల్ కార్యాలయంలో ..

చిలిపిచెడ్: చండూర్‌లో బతుకమ్మల నిమజ్జనంలో మహిళలు

ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ

రామాయంపేట/చిలిపిచెడ్/కౌడిపల్లి/చిన్నశంకరంపేట/చిన్నశంకరంపేట/శివ్వంపేట, అక్టోబర్ 7: ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ.. ఏమేమి కాయొప్పనే గౌరమ్మ.. తంగేడి పువ్వొప్పనే గౌరమ్మ.. అంటూ సోమవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు తంగేడు, గునుగు, బంతి పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. మహిళలు రంగురంగుల పూవ్వలను సేకరించి బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం అందరూ ఒక్కచోటకు చేరి బతుమక్మ పాటలు పాడుతూ ఆడుతూ సంబురాలు చేసుకున్నారు. అనంతరం బతుక మ్మలను గౌరమ్మ పాటలు పాడుతూ ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనాలు చేశారు. పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు అందరూ కలిసి బతుకమ్మ ఆటపాటలతో ఉత్సావాలు నిర్వహించారు. అనంతరం మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆట ఆడిన ఆ తర్వాత బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బీరప్ప పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామంలోని ప్రధాన వీధుల వద్ద ఉంచి మహిళలు బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు.

శివ్వంపేట: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

చిన్నశంకరంపేట బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పాపన్నపేట: గోకుల్‌షెడ్డులో స్కంద మాతగా పూజలు

మహా చండీ దేవీగా అమ్మవారు

రామాయంపేట/పాపన్నపేట/చిలిపిచెడ్/అల్లాదుర్గం/ నిజాంపేట, అక్టోబర్7: శరన్నరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం స్కంద మాత రూపంలో మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఏడుపాయల వనదుర్గాభవానీ మాతను స్కంద మాతగా గోకుల్ షెడ్డులో పెసరరంగు పట్టు వస్త్రంతో అలంకరించారు. రామాయంపేట, నిజాంపేట, చిన్నశంకరంపేటలో దుర్గామాత మహా చండీదేవీగా దర్శనమిచ్చారు. రామాయంపేట మం డలం అక్కన్నపేట గ్రామంలోని మండపం వద్ద భాగవతం ఆటలు ఆడారు. అమ్మవారికి మంగళహారతులు, నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో అన్నదానం చేశారు. చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్‌లో చాముండేశ్వరీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

చిలిపిచెడ్‌లో..

అల్లదుర్గంలో కుంకుమార్చన

కౌడిపల్లి: కొట్టాలలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చేగుంట:

కౌడిపల్లిలో..

పెద్దశంకరంపేట దుర్గామాత వద్ద ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కొల్చారంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి

నిజాంపేట: మహాచండీ దేవి అవతారంలో అమ్మవారు

చిన్నశంకరంపేట కొర్విపల్లిలో గౌరీ చండీకాదేవిగా

మెదక్ రూరల్: మచవరంలో

అల్లదుర్గంలో...

రామాయంపేట: అక్కన్నపేటలో భాగవతం ఆట

రామాయంపేటలో కలశ పూజలో మున్సిపల్ చైర్మన్

పెద్దశంకరంపేట రాణిశంకరమ్మ గడికోటలో..

రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్,అక్టోబర్7: అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిధిలోని ఔత్సహిక ఫొటోగ్రాఫర్లకు ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్‌కు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21న వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోలీసుల త్యాగాలు, విధుల్లో ప్రతిభను తెలిపేలా ఇటీవల కాలంలో తీసిన 3 ఫొటోలు, 3 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిల్మ్ తీసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఈ నెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ పీఆర్వోకు అందజేయాలని సూచించారు.

లావణీ భూముల కబ్జాదారుపై చర్యలు తీసుకోవాలి

నర్సాపూర్, అక్టోబర్7: లావణీ భూమిని పట్టాగా మార్చిడి చేసుకుని అక్రమంగా సంపాదిస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాగజ్‌మద్దూర్ గ్రామస్తులు కోరారు. సోమవారం నర్సాపూర్‌లో కాగజ్‌మద్దూర్ గ్రామస్తులు మాట్లాడుతూ మండలంలోని కాగజ్‌మద్దూర్ గ్రామ శివారులోని లావణీ పట్టా భూమి సర్వే నెంబర్ 176/3ఆ, 176/8ఆ లో 4 ఎకరాల భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం లావణి పట్టాగా 2017-18 వరకు పహాణి రికార్డుల్లో, ఆన్‌లైన్‌లో నమోదు కాబడిన్నారు. ఈ భూమిని కొంతమంది రియల్ ఏస్టేట్ వ్యాపారులు పేద రైతుల నుంచి అతి తక్కువ ధరకు కొనిఆ భూమిని అధికారులతో కుమ్మక్కై పట్టా భూమిగా మార్పు చేసుకున్నట్లు ఆరోపించారు. లావణీ పట్టా భూములను కొనుగోలు చేసిన వారి నుంచి జప్తు చేసుకోవాలన్నారు.

పంచాయతీ కార్మికులకు బట్టల పంపిణీ

నర్సాపూర్, అక్టోబర్ 7: మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ పంచాయతీ కార్మికులకు సోమవారం బట్టలు అందజేశారు. దసరా కానుకగా పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

రెగ్యులర్ అసిస్టెంట్ లేబర్ అధికారిని నియమించాలి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 7: జిల్లా కేంద్రంలో రెగ్యులర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌ను నియమించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వారాజు మాట్లాడుతూ లేబర్ అధికారి లేక పోవడంతో ఈ ప్రాంత కార్మికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వారికి సంబంధించిన క్లెయిమ్స్, లేబర్ కార్డులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లాలో ఇటుక బట్టీల్లో సంఘటిత కార్మికులు, బాల కార్మికులు ఎక్కువగా ఉన్నారని, లేబర్ అధికారులు తనిఖీలు నిర్వహించిన సందర్భాలు లేవన్నారు. తక్షణమే రెగ్యులర్ లేబర్ అధికారిని నియమించి కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరారు.

ఘనంగా అయ్యప్పస్వామి పూజలు

రామాయంపేట, అక్టోబర్ 7: రామాయంపేటలోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్-సౌమ్య దంపతులు పూజలు చేశారు. స్వామికి అభిషేకాలు, బలిహరన, అష్టోత్తర కలశాభిషేకాలు, పూర్ణాహుతి, కలశాలతో దేవాలయ చుట్టూరా ప్రదక్షిణలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీల అందజేత

నర్సాపూర్, అక్టోబర్ 7: నర్సాపూర్‌లోని ఏఆర్ఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి బాధి త కుటుంబ సభ్యులకు సోమవారం రూ.3.50లక్షల ఎల్‌వోసీలను అందజేశారు. హత్నూరా మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన నాగరాణికి రూ.2,25,000, నర్సాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి సువర్ణకు రూ.1.25 లక్షల ఎల్‌వోసీని రాజిరెడ్డి అందజేశారు.



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, SIREESHA KOGANTI W/o. SOMURI RAVINDRA R/o. Villa No. 159, Praneeth Pranav Panorama, Ameenpur, Sangareddy, T.S. My name is recorded in my Passport as SOMURI SIREESHA and my name is recorded in Aadhar Card as SIREESHA KOGANTI. Both names as **SOMURI SIREESHA** and **SIREESHA KOGANTI** belongs to one and the same person only.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చేపలవేటకువెళ్లి యువకుడి మృతి

పాపన్నపేట, అక్టోబర్ 7: చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని యూసూఫ్‌పేటలో జరిగింది. గ్రామానికి చెందిన రొడ్డ యాదయ్య(30) సోమవారం గ్రామ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో నీటిలో మునిగి, మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. యాదయ్య వ్యవసాయం చేస్తూ, చేపలు పడుతూ ఉపాధి పొందుతున్నాడు. మృతుడికి భార్య అనసూయతో పాటు ఇద్దరు కుమారులున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ఘటనల్లో నలుగురు మృతి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు, చెరువులో పడి మరొకరు, పరిస్థితి విషమించి ఒకరు మృత్యువాత

వెంకటి (ఫైల్)

మృతదేహాన్ని తీస్తున్న సిబ్బంది

సాయిలు(ఫైల్)

విఠల్ (ఫైల్)

రామాయంపేట, అక్టోబర్ 7: వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందిన ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. మండలంలోని అక్కన్నపేట పక్కిరసాల గుట్ట వద్ద ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళి తే గ్రామానికి చెందిన ముత్యపు వెంకటి (45) రామాయంపేటలో పనులు ముగించుకుని తన బైక్‌పై స్వగ్రామం అక్కన్నపేటకు వెళ్తుండగా మార్గమధ్యలో పక్కిరసాల గుట్ట వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిం ది. దీంతో వెంకటి అక్కడికక్కడే మృతి చెందా డు. విషయం తెలుసుకున్న రామాయంపేట పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య మంజుల, ఇద్దరు కుమారులు ఉన్నారు.

కొచ్చెరువులో పడి ఒకరు..

రామాయంపేటలోని కొచ్చెరువులో పడి ఒకరు మృతి చెందిన ఘటన పట్టణంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన పుట్టి స్వామి (48) ఆదివారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి న వ్యక్తి రాత్రి అయినా ఇంటికి రాలేదు. దీం తో కుటుంబీకులు బంధువుల వద్ద ఆరా తీశా రు. ఎక్కడా ఆధారాలు లభించలేదు. సోమవారం ఉదయం చెరువు ప్రాంతం నుంచి వెళ్లే స్థానికులు కొచ్చెరువులో మృతదేహం కనిపించిందంటూ పోలీసులకు సమాచారం చేరవేశారు. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు పుట్టి స్వామిగా గుర్తించారు. మృతదేహాన్ని ఫైర్ స్టేషన్ సిబ్బందితో చెరువులో నుంచి బయటకు తీసి పంచనామా నిర్వహించారు. అనంతరం కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

పాపన్నపేట, అక్టోబర్7: ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఓవ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మల్లంపేట గ్రామ శివారులో జరిగింది. స్థానికుల సమాచారం మేరకు కొత్త లింగాయిపల్లి గ్రామానికి చెందిన కోలు కురి సాయిలు (48) పాపన్నపేట నుంచి లింగాయిపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో మల్లపేట గ్రామ శివారులో సంగయ్య గుడ్ల వద్ద వాహనం అదుపు తప్పి కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

పరిస్థితి విషమించి..

మనస్తాపంతో పురుగు మందు తాగి, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొడుపాకలో చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన బూసనెల్లి విఠల్ (66) రెండేండ్ల నుంచి మద్యానికి బానిసగా మారాడు. మద్యం మత్తులో కుటుంబీకులతో గొడవ పడుతున్నాడు. ఇది సరికాదని కుటుంబీకులు నచ్చజెప్పారు. దీంతో మనస్తాపానికి గురైన విఠల్ పురుగు మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబీకులు చికిత నిమిత్తం మెదక్ ఏరియా దవాఖానకు, అక్కడ నుంచి హైదరాబాద్‌లోని ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్

- రెండో రోజు హోరాహోరీగా పోటీలు



క్రీడాకారిణులతో కరచాలనం చేస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 7: చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసికోల్లాసాకి దోహదపడుతాయని జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్ అన్నారు. మెదక్ స్టేడియంలో రెండో రోజు సోమవారం ఎస్‌జీఎఫ్ 68వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలికల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలను సందర్శించి, క్రీడకారులను కరచలనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఆటలు ఆడితేనే దృఢంగా ఉంటారన్నారు. విద్యార్థినిలు చదువులతో పాటు క్రీడల్లోను రాణించాలన్నారు. లీగ్ దశలో ప్రతిభ కనబర్చిన ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల జట్లు సెమి ఫైనల్ చేరుకున్నాయి. కార్యక్రమంలో సినీ నిర్మాత మామిడి సుధాకర్, వ్యాయమ ఉపాధ్యాయులు సంఘం అధ్యక్షులు నాగరాజు, సిద్దార్ద్ విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్ చౌదరి, వ్యాయమ ఉపాధ్యాయులు మాధవరెడ్డి, చంద్రమోహన్, శ్యామయ్య, దేవేందర్‌రెడ్డి, రాజేందర్, మహిపాల్, రవి, పద్మ, సరోజిని పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

మెదక్‌రూరల్, అక్టోబర్ 7: మెదక్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి పథకంలో చేపట్టిన పనులపై సోమవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో రంగాచార్యులు, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి పాల్గొన్నారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024మార్చి 31 వరకు మండలంలోని గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులపై నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘు, హెచ్ఆర్ మెనేజర్ రాజేందర్‌రెడ్డి, దత్తు, రమేశ్, ఏపీఎం వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.25వేల విరాళం

చిన్నశంకరంపేట, అక్టోబర్ 7: ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంతారెడ్డి తిరుపతిరెడ్డి 25 వేల రూపాయల విరాళాన్ని సోమవారం అందించారు. మండలంలోని సంగాయపల్లిలో నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు.

విరాళాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంతారెడ్డి

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 7: పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. వార్డులోని వీధులను శుభ్రపరిచి పిచ్చి చెట్లను తొలిగించారు. డ్రైనేజీలను శుభ్రపరిచారు. వార్డు కౌన్సిలర్ తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. కార్యక్రమంలో బొడ్డుల రుక్మిణి కృష్ణ, పారిశుధ్య జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తపస్ ఉపాధ్యాయ సంఘం మండలాధ్యక్షుడిగా శ్రీహరి

చిన్నశంకరంపేట, అక్టోబర్ 7: మండల తపస్ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎల్లం, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా మహేశ్, కోశాధికారిగా నరేందర్, ఉపాధ్యక్షులుగా భాస్కరరావు, లక్ష్మి, కిషన్, వెంకటేశ్, కార్యదర్శులుగా నవిత, మంగరాణి ఎంపికయ్యారు.

పక్కాగా డిజిటల్ సర్వే నిర్వహించాలి

క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 7: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనున్న డిజిటల్ కార్డు సర్వే పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో కొనసాగుతున్న సర్వే ను కలెక్టర్ పరిశీలించారు. అధికారులను సర్వే గురించి అడిగి తెలుసుకుని, తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తుల పేర్లు, పుట్టిన తేది, వయస్సు, కుటుంబంతో గల సంబంధం, ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేయాలన్నారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. మున్సిపాలిటీలో 289 కుటుంబాలు లక్ష్యంగా నా లుగు బృందాలు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబుతో పాటు రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, అక్టోబర్ 7: అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సంబంధిత అదికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు.

రామాయంపేటలో

రామాయంపేట, అక్టోబర్ 7: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని తలపెట్టిందని, ఎలాంటి సమస్యలు న్నా నేరుగా రామాయంపేట ప్రజావాణిలో తమ దరఖాస్తులు అందజేయాలని తహసీల్దార్ రజినీకుమారి అన్నారు. ప్రజావాణిలో 8 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

మెదక్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ) : గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు గ్రీవెన్స్ సెల్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బసవరాజు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రెండో పీఆర్సీ పరిధిలోకి పంచాయతీ సిబ్బందిని తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లాలు, రంగనాయక్, మల్లేశం, శివయ్య, శ్రీను పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్ వేతనాలు, మెను బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ, యాదమ్మ, బేగం, సత్యమ్మ, నాగరాజు మాట్లాడారు. బతుకమ్మ, దసరా పండుగలు నిర్వహించుకోలేని గడ్డు పరిస్థితుల్లో కార్మిక కుటుంబాలు ఉన్నాయన్నారు. పభుత్వం స్పందించి వేతనాలు, బిల్లులు చెల్లించాలన్నారు. లేకుంటే ఆందోళనలు చేపడతామన్నారు.

మెడికల్ షాపుల మండలాధ్యక్షుడిగా రెడ్యా నాయక్

చిలిపిచెడ్, అక్టోబర్ 7: చిలిపిచెడ్ మెడికల్ షాపు, ఫార్మసిస్టుల మండలాధ్యక్షుడిగా ఆర్.రెడ్యా నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం చిట్కుల్ బద్రియ తండాకు చెందిన రెడ్యానాయక్‌ను మెడికల్ షాపు, ఫార్మసిస్టుల మండల అధ్యక్షుడిగా, అంతారం గ్రామానికి చెందిన కె.సత్యనారాయణను ప్రధాన కార్యదర్శిగా, సోమక్కపేట గ్రామానికి చెందిన గణేశ్‌గౌడ్‌ను కోశాధికారిగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రెడ్యానాయక్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

త్రిబులార్ అవార్డు విచారణ పూర్తి

రైతువేదికలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

నర్సాపూర్, అక్టోబర్7: నర్సాపూర్ డివిజన్ పరిధిలోని 17 గ్రామాలకు సంబంధించిన త్రిబులార్ అవార్డు విచారణ నేటితో పూర్తయిందని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని రైతువేదికలో శివంపేట్ మండలం కొంతాన్‌పల్లి, రత్నాపూర్ గ్రామాలకు సంబంధించిన రీజనల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోతున్న రైతులతో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అవార్డు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇచ్చిన అభ్యంతరాలపై సర్వేయర్లు ముందుగా వారికి సమాచారం ఇచ్చి మళ్లీ రీ సర్వే చేసి అభ్యంతరాలను పరిష్కరిస్తారని వెల్లడించారు.